## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.22-11-2017.**

# <u>ఎస్.ఐ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని టైటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2014వ సంవత్సరంలో **క్రైం.నెం.715/2014 సెక్షన్ 420 ఐ.పి.సి** కేసులో నిందితుడు విజయవాడ అంబాపురాయికి చెందిన సాన్యమ్ ఛాముండేస్వర ఆంజనేయ చలపతి బాబు అలియాస్ చెక్రీ (34)కు ఈ రోజు అనగా ది.22.11.2017న చీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ గారు నిందితునకు ఒక సంవత్సరం ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమానా విదించడమైనది.

వివరాల్లోకి వెళితే.. వరంగల్ జిల్లాకు చెందిన శ్రీకొప్పు శ్రీనివాస్‌ను ముద్దాయి అయిన చలపతిబాబు పరిచయం చేసుకుని నేను హోమ్ మినిస్టర్ సభితా ఇంద్రా రెడ్డిగారి కారు డ్రైవర్‌ను అని చెప్పి 2012వ సంవత్సరం నుండి పరిచయంగా ఉంటూ శ్రీనివాస్‌కు ఎస్ఐ ఉద్యోం ఇప్పిస్తానని నమ్మబలికి అందుకు 5 లక్షలు కర్చు అవుతుంది అని చెప్పగా అది నమ్మిన ఫిర్యాది మూడు సార్లుగా ముద్దాయికి రెండు సార్లు బ్యాక్ ద్వారా మరియు ఒక సారి ప్రత్యక్షంగా మొత్తం 2 లక్షల 40 వేరు రూపాయిలను ముద్దాయి అయిన చలపతి బాబుకు 2014సంవత్సరం వరకు ఇవ్వడం జరిగింది. అదేవిదంగా లావిడియా మోహన్ లాల్ అనే అతని దగ్గర కూడా పైవిదంగానే చెప్పి విడతల వారీగా 2 లక్షలు తీసుకుని ఎస్ఐ ఉద్యోగం ఇప్పించ కుండా మోసం చేసినట్లు ఈ క్రంలో భాదితులైన శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ది.03.12.2014వ తేది టూటౌన్ ఎస్ఐ శ్రీ అర్జున్ రాజు గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన సాన్యమ్ ఛాముండేస్వర ఆంజనేయ చలపతి బాబు అలియాస్ చెక్రీ (34)పై కేసు నిరూపించ బడటంతో ఈ కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యుటర్ ప్రాసిక్యుషన్ తరుపున కుమారి వై.సత్యవాణి గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 9 మంది సాక్షులను విచారించి ముద్దాయిలపై నేరం ఋజువైనందున, చీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ జడ్జి శ్రీ భూపాల్ రెడ్డి గారు ఈ రోజు అనగా ది.22.11.2017న నిందితునకు ఒక సంవత్సరం ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమానా విదించడమైనది.

---xx---